



# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

సోమవారం, 11 డిసెంబర్ 2023 5 పేజీలు


## సింగరేణి కార్మికుల సమస్యలపై
# నిత్యం పోరాడే
## సిఐటియునే గెలిపించండి



2 లో



## స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులుగా
# యాదగిరి సత్తయ్య

**మందమర్రి టౌన్, డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్.**



స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులుగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు గోదావరిఖని పట్టణంలో సిఈఆర్ క్లబ్, ఆర్జి-1లో ఆదివారం జరిగిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నిర్వహణ సన్నాక సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్త బొగ్గు గని కార్మికుల సమస్యలపై చర్చించే అత్యంత ప్రాధాన్యత కలిగిన స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులుగా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ను నామినేట్ చేసినట్లు కొత్త కాపు లక్ష్మారెడ్డి స్టాండేషన్ కమిటీ ఆన్ సేఫ్టీ బోర్డు బి.ఎం.ఎస్ జాతీయ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, సీఎంపీఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు ఇట్టి సమావేశంలో ప్రకటించారు. సింగరేణి చరిత్రలో స్టాండేషన్ కమిటీలో ఇప్పటివరకు అవకాశం లేదని సింగరేణి నుండి యాదగిరి సత్తయ్య మాత్రమే ఉన్నారని సింగరేణి కార్మికుల సమస్యలకు పరిష్కారం కొరకు ఉపయోగించు కోవాలని కార్మిక ప్రతినిధులకు తెలియజేశారు. సింగరేణి నుండి అత్యధిక ప్రాధాన్యత కల్పించి స్టాండేషన్ కమిటీ సభ్యులుగా నియమించినందుకు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర కమిటీ తరపున కొత్తకాపు లక్ష్మారెడ్డికి అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి టి.స్.పవన్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం సభా విధానాలు, సంప్రదాయాలను ఉల్లంఘించింది

- ▼సీనియర్ సభ్యులను కాదని అక్బరుద్దీన్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించారు
- ▼రాజకీయ లబ్ది కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం సరికాదు
- ▼నిర్మల్‌లో అక్రమ డీ 1 పట్టాలు, ప్రభుత్వ భూముల కబ్జాలు బయటకు తీస్తాం
- ▼బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడి



2 లో

# అంకలమ్మ దేవికి పట్టు వస్త్రాలు సమర్పించిన
## మాజీ శాసన సభ్యురాలు పాల్వాయి రాజ్యలక్ష్మి,సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి

**కౌటాల డిసెంబర్ 10సూర్య మేజర్ న్యూస్**

కౌటాల మండల కేంద్రంలోని కంకలమ్మగుట్టపై వెలసిన స్వయంభూ శ్రీ కేతేశ్వర స్వామి కంకలమ్మ దేవి అమ్మవార్ల జాతర మహోత్సవము సందర్భంగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి , సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ కంకలమ్మ దేవి కృప వలన మన ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, పిల్లాపాపలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో మన ప్రాంతం భాసిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబును,బిజేపి జిల్లా అధ్యక్షులు డా.



కొత్తపల్లి శ్రీనివాస్‌ని శాలువాతో సత్కరించి మోమెంటో అందజేశారు.



ఈ కార్యక్రమంలో భక్తులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

సూర్య



# కాంగ్రెస్ ప్రభుత్వం సభా విధానాలు, సంప్రదాయాలను ఉల్లంఘించింది

- సీనియర్ సభ్యులను కాదని అక్బరుద్దీన్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించారు
- రాజకీయ లబ్ది కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం సరికాదు
- నిర్మల్‌లో అక్రమ డీ 1 పట్టాలు, ప్రభుత్వ భూముల కబ్జాలు బయటకు తీస్తాం
- బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్,డిసెంబర్10,సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం సభా విధానాలు, సంప్రదాయాలను ఉల్లంఘించి సీనియర్ సభ్యులను కాదని అక్బరుద్దీన్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించడం ఎంతమాత్రం సరికాదని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం, మజ్లీస్ పార్టీ మెప్పు కోసం, కొన్ని వర్గాల ప్రజలను ఆకర్షించేందుకే ప్రభుత్వం పనిగట్టుకొని ఈ నిర్ణయాన్ని తీసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సభ సంప్రదాయాలను ఉల్లంఘించడం వల్లనే బీజేపీ పార్టీ తరపున ఎమ్మెల్యేలుగా గెలిచిన సభ్యులు అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేయలేరని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఏ వర్గానికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. గతంలో ఎంఐఎం, బీజేపీ దోస్తులని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని, ప్రస్తుతం ఆ పార్టీ నిజస్వరూపం బయటపడిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒకే రక్తమని, మూడు పార్టీలు ఒకే నావపై ప్రయాణం చేస్తున్నాయి ఎద్దేవా చేశారు. హిందూ మతాన్ని, ధర్మాన్ని కించపరిచిన అక్బరుద్దీన్ ఓవైసీ ప్రొటెం స్పీకర్ నియమించడాన్ని సహచర సభ్యుడు రాజాసింగ్ వ్యతిరేకించాలని కానీ ఆయన చేసిన వ్యాఖ్యాలు తప్పు పట్టడం సరికాదని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రొటెం స్పీకర్ నియమించడంపై వ్యతిరేకించి అసెంబ్లీ ఎదుట నిరసన తెలిపామని ఇదే విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ నెల 14న దళిత బిడ్డ, స్పీకర్ గా నియమితులైన ప్రసాద్ సమక్షంలో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేస్తారని పేర్కొన్నారు. నిర్మల్ నియోజకవర్గ చరిత్ర ఎన్నడూ లేని విధంగా 51 వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారని, ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో వమ్ము చేయకుండా అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని సమస్యల పరిష్కారానికి దశలవారీగా పరిష్కరిస్తానని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే డబుల్ ఇంజన్ సర్కార్ తో ఊహించని అభివృద్ధి జరిగి ఉండేదని అన్నారు. రాబోయే రోజుల్లో దేశ ప్రధాని మోడీ నాయకత్వంలో బీజేపీ ఆశయాలకు అనుగుణంగా డబుల్ ఇంజన్ సర్కార్ కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. నిర్మల్ లో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని డీ1 పట్టాలు చేసిన జాబితా సిద్ధంగా ఉందని, ఒక్కొక్కటి బయటకు తీస్తామని తెలిపారు. పేద భూములను కబ్జా చేసిన వారిని విడిచి పెట్టేది లేదని, దీనిపై కమిషన్ వేసి నిజానిజాలను బయటకు తీస్తామని పేర్కొన్నారు. భూ అక్రమలపై అసెంబ్లీలో గళమెత్తుతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసపూరిత మేనిఫెస్టోను రూపొందించి అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే హర్షిస్తామని, లేనట్లయితే ప్రభుత్వంపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాయకులు రావుల రామ్ నాథ్, మెడిసెమ్మ రాజు, చందు, ముత్యం రెడ్డి, అర్జున్, జమాల్, వెంకటేష్, రాచకొండ సాగర్, శంకర్ పతి, కొండాజీ శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలపై నిత్యం పోరాడే సిఐటియునే గెలిపించండి




**రామకృష్ణాపూర్, డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ లోని యూనియన్ ఆఫీసులో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలతో ఎన్నికలపైన సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల కావాలని సింగరేణి వ్యాప్తంగా పోరు యాత్ర మొదలుపెట్టి సొంతింటి కలతో కార్మికులకు అవగాహన తీసుకురావడం జరిగిందని 2011 నుండి అలవెన్స్ లపై ఐటి మాఫీ కొరకు పోరాటం చేస్తున్నా 30వేల పైచీలకు కార్మికులతో సంతకాల సేకరణ చేసి ఇందిరాపార్క్ వద్ద కూడా ధర్నా చేశామని టీఆర్ఎస్ కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు ఈ అంశాలపై వినతి పత్రాలు ఇచ్చిన ఏనాడు అసెంబ్లీలో స్పందించలేదని నేడు కాంగ్రెస్ గెలిచిన ఎమ్మెల్యేలకు సైతం జరిగిందని తెలిపారు. చివరకు అన్ని యూనియన్లు రాజకీయ పార్టీల సైతం ఈ అంశాలపై స్పందించే స్థాయికి తీసుకురావడం జరిగిందన్నారు. గెలిచిన యూనియన్లు స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించకుండా క్వార్టర్లు డిప్యూటేషన్ల పైరవీలకు పరిమితమై సమస్యలు పట్టించుకోకపోతే సిఐటియుగా ఈ అంశాలపై పోరాడుతున్నామన్నారు. ప్రభుత్వ అనుబంధ సంఘాలు ఉంటే కార్మిక సమస్యలపై యాజమాన్యాన్ని ప్రశ్నించరని టిబిజికేఎస్ వలన కార్మికులకు తెలిసి వచ్చిందని, చివరకు కార్మికులకు శుభ్రమైన నీళ్లు కూడా ఇప్పించలేని స్థితి ఉన్నదని తెలిపారు. ఇంటికిరాయి ఇవ్వకుండా ఉన్న రెండు సంఘాల తీరును ప్రశ్నిస్తూ యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి ఇప్పిస్తున్నామని తెలిపారు. అందుకే ఈసారి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాగరాజు గోపాల్, బ్రాంచ్ అధ్యక్షులు ఎస్. వెంకట్ స్వామి కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు ఐలయ్య, సంజీవ్, వివిధ గనుల పిట్ సెక్రటరీ జడల. ప్రవీణ్, సంకే. వెంకటేష్ , ఆయిందాల.శ్రీనివాసు, మేడి. రాజమల్లు, లింగాల రమేష్, నాగవెల్లి శ్రీధర్, కె.చైతన్య రెడ్డి భేతీ. భరత్, వేణుగోపాల్, దొండ. నవీన్, ఏ.రాజ్ కుమార్, శ్రీనివాసు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పథకంను సద్వినియోగం చేసుకోవాలి..మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజుర సత్యం

**ఖానాపూర్ డిసెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒకటైన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకమును ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజుర సత్యం ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకము 2008వ సంవత్సరము జూలై 18వ తేది నుండి అమలు చేయబడుతున్న ఒక ప్రత్యేకమైన సమాజ ఆరోగ్య భీమా పథకం అన్నారు. ఆరోగ్య శ్రీ పథకం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చికిత్స కోసం సంవత్సరానికి 10 లక్షల రూపాయల వరకు ఆర్థిక రక్షణను అందిస్తుంది అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం కాగానే ఐదు లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ బీమాను 10 లక్షలకు పెంచినాడని అన్నారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రాజేందర్ మాట్లాడుతూ 85 లక్షల కుటుంబాలకు ఈ పథకం వర్తింప చేస్తున్నారని, దారిద్యరేఖకు దిగువన ఉన్నవారు, ఆహార భద్రతా కార్డు కలిగి ఉన్నవారు ఆరోగ్యశ్రీకి అర్హులు అన్నారు.1672 ప్యాకేజీలు పథకం కింద కవర్ చేయబడ్డాయని వాటిలో సర్జికల్ 289, మెడికల్ 1383 ఉన్నాయని అన్నారు. కుటుంబ పరిమాణంపై ఎటువంటి పరిమితి లేదని అన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు దయానంద్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పేద ప్రజలకు వరం అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స తీసుకునే వ్యక్తుల కు చికిత్స పూర్తి ఉచితంగా చేస్తారని, చికిత్స సమయంలో ఉచిత ఆహారం అందిస్తారని, ఇంటికి వచ్చేటప్పుడు రవాణా చార్జీలు కూడా ఇస్తారని అన్నారు. డయాలసిస్ రోగులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం, పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపినారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యం సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్ నాయక్, మండల కో ఆప్షన్ మెంబర్ ముజీద్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాష, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, నాయకులు తోట సత్యం, కదార్ల గంగ నర్సయ్య, అమనుల్లా ఖాన్, జంగిలి శంకర్, జహీర్, ఆస్పత్రి సిబ్బంది డాక్టర్ వంశీ, శాంతన్, జయలలిత తదితరులు పాల్గొన్నారు.






## సంకటహర చతుర్థి రోజు మాటేగాం గ్రామానికి ప్రత్యేకం

**బైంసా ,డిసెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా బైంసా మండలంలోని మాటేగాం గ్రామానికి ప్రతి నెల వచ్చే సంకటహర చతుర్థి ప్రత్యేకం.వివరాల్లోకి వెళితే మాటేగాం గ్రామంలో స్వయంభుగా చెట్టు కొరడికి వెలిసిన శ్రీ కొరడి గణనాథుడు కోరిన కోరికలను తీర్చే వరసిద్ధి వినాయకుడిగా ప్రసిద్ధి చెందాడు.ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాల్లో తెలంగాణ ప్రజలే కాకుండా మహారాష్ట్ర ప్రజలు సైతం వేలాది సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.స్వామివారు కొలువైన సంవత్సరం నుండి ప్రతినెల వచ్చే సంకష్టహర చతుర్థి రోజున దేవాదాయ కమిటీ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కొరడి గణపతి ఆలయంలోని వినాయకుని చిత్రపటానికి పూజలు నిర్వహించి అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది. అందుకే సంకట హర చతుర్థి ఆ గ్రామానికి ప్రత్యేకం.



సూర్య

సోమవారం,11 డిసెంబర్ 2023

# రాముని చెరువు వాకర్ అసోసియేషన్ అధ్యక్షునిగా గజెల్లి వెంకటయ్య



**మంచిర్యాల,డిసెంబర్10,సూర్య మేజర్ న్యూస్**


రాముని చెరువు వాకర్ అసోసియేషన్‌కు ఆదివారం జరిగిన ఎన్నికల్లో 172 ఓట్ల భారీ మెజారిటీతో అధ్యక్షునిగా ఘనవిజయం సాధించిన గజెల్లి వెంకటయ్య.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట వాకర్ అసోసియేషన్ కు ప్రజాస్వామ్య పద్ధతిలో సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉదయం 6 గం నుండి 8గం.ల వరకు జరిగిన ఎన్నికల్లో 172 ఓట్ల భారీ మెజార్టీతో అధ్యక్షునిగా గజెల్లి వెంకటయ్య ఘనవిజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు సీనియర్ అడ్వకేట్ కర్రే లచ్చన్న,కైరం జనార్ధన్,రంగారావు,రమేష్ తెలియజేసినారు. అదేవిధంగా అధ్యక్షునిగా పోటీ చేసిన ప్రత్యర్థి అయిన మొగిలి తిరుపతికి 10 ఓట్లు వచ్చినాయని, పోటీ లేకుండా ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శిగా మల్లేశం,కోశాధికారిగా సిద్ధంశెట్టి ప్రవీణ్, ఎన్నికైనట్లు తెలియజేసినారు. ఎన్నికల్లో విజయం సాధించిన అధ్యక్షుడు గజేల్లి వెంకటయ్య, కార్యదర్శి ఎం మల్లేశం, కోశాధికారిగా ప్రవీణ్‌తో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గెలుపొందిన వారిని రాముని చెరువు అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరినారు.

## కొండగట్టు అంజన్న స్వామి వారిని దర్శించుకున్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**ముధోల్,డిసెంబర్10,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ



చైర్మన్ జాదవ్ రాజేష్ బాబు, బిజెపి నాయకులు గంగాధర్ గౌడ్, భైంసా మునిసిపల్ మాజీ చైర్మన్ గంగాధర్ , బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన ముధోల్ ఎమ్మెల్యే



**ముధోల్,డిసెంబర్10,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఆదివారం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ను కలిశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ ముధోల్ లో భారీ మెజారిటీతో గెలుపొందిన పవర్ రామారావు పటేల్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, భైంసా మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, లోకేశ్వరం మాజీ జెడ్పిటిసి సురేష్ బాబు, గంగాధర్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ముధోల్,డిసెంబర్10,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని 1991-92వ 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ 31 సంవత్సరాల తర్వాత పదో తరగతి విద్యార్థులు ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.

## బెల్లంపల్లిలో ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి డిసెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీలలో అధికారంలోకి వచ్చాక 2రోజులలోనే 2 పథకాలను ప్రారంభించినట్లు బెల్లంపల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎమ్మెల్యే లాంచనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మిగతా గ్యారెంటీలను త్వరలో అమలు చేస్తామని అన్నారు. గతంలో ఎన్నికల సమయంలో నేను బెల్లంపల్లిలో ఉండనని హైదరాబాద్ ఉంటానని ప్రచారం బాగా చేశారని, ప్రజలకు నేను ఇచ్చిన హామీ ప్రకారంగా బెల్లంపల్లిలోనే ఉంటా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం అయ్యేలా చేస్తానని, బెల్లంపల్లి ప్రజలు నాపై ఉంచుకున్న నమ్మకాన్ని 100% నిలబెట్టుకుంటానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య ఫోర్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు ...ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి డిసెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కృతజ్ఞతలు తెలిపారు.పట్టణంలోని ఆయన నివాసంలో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు. నియోజకవర్గ అధికారులందరూ కలిసి పనిచేసుకుందామని తెలిపారు. అదిలాబాదు జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాల్సి ఉందన్నారు .తమకు అవకాశం ఇచ్చిన సోనియా గాంధీకి , రాహుల్ గాంధీకి ప్రియాంక గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు బెల్లంపల్లి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న పనులన్నీ తెలుసుకొని వాటి గురించి ఎప్పటికప్పుడు అధికారులతో తెలుసుకొని పూర్తి చేసుకుందామని అన్నారు. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పుడు ఉండేలా క్యాంప్ ఆఫీస్‌లో మూడు వారంలో నాలుగు రోజులు ఉంటూ. ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని. వారు అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేతా శ్రీధర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.



సూర్య

సోమవారం,11 డిసెంబర్ 2023

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-మహాలక్ష్మి,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకలను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**






**ఆదిలాబాద్ ,డిసెంబర్10,సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని,బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరారు.ఆదివారం బోథ్ పట్నంలో మహాలక్ష్మి,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను సంబంధిత శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహా లక్ష్మి పథకం క్రింద మహిళకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకం,తోపాటు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద పేద ప్రజలకు 10 లక్షల రూపాయల వరకు వైద్య సదుపాయాన్ని ప్రభుత్వం కలిపించిందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వం ఏదైతే ప్రజలకు హామీలు ఇచ్చారో అవి తొరగ నెరవేర్చాలని ప్రభుత్వానికి కోరారు.ముందుగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను,పలువురు నాయకులు శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ తుల శ్రీనివాస్,జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి,ఎంఎసి,చైర్మన్ రుక్మాన్ సింగ్,ఎంపీపీ రాథోడ్ సజన్, మండల కన్వీనర్ నారాయణ్ రెడ్డి,సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ సురేందర్ యాదవ్,కో ఆప్షన్ సభ్యుడు తాహిర్ బిన్ సలాం,మాజీ మండల కన్వీనర్ సదానందం, తలమడుగు మండల కన్వీనర్ తోట వెంకటేష్,ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్ మరియు అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తా

**-కంది శ్రీనివాస రెడ్డిని కలిసిన రిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులు**



**ఆదిలాబాద్ ,డిసెంబర్10,సూర్య మేజర్ న్యూస్:**
రిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆయన క్యాంప్ కార్యాలయం ప్రజా సేవ భవన్ లో రిమ్స్ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ కార్మిక సంఘం అధ్యక్షులు అక్రమ్ ఖాన్ ,ప్రధాన కార్యదర్శి దేవిదాస్ ఆధ్వర్యంలో కార్మికులు కంది శ్రీనివాస రెడ్డిని ,కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు.తమ కిచ్చే అరకొర వేతనాల్లో కాంట్రాక్టర్ కోత పెడుతున్నారని ఒక్కో కార్మికుని జీతం నుండి 3 వేల వరకు అక్రమంగా కట్ చేస్తున్నారిని చెప్పారు. అలాగే పేషంట్ కేర్ టేకర్స్ గా తీసుకొని ఇతర విధులు అప్ప చెబుతూ పని భారం మోపుతున్నారని, కార్మికుల పట్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ దృష్టికి తమ సమస్యలు చేర్చి తమకు న్యాయం చేయాలని కోరగా కంది శ్రీనివాస రెడ్డి సానుకూలంగా స్పందించారు. అనంతరం శాలువా,పుష్ప గుచ్చంతో కంది శ్రీనివాస రెడ్డి ని సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలూరి గోవర్ధన్ రెడ్డి, భూపెల్లి శ్రీధర్, షెడ్మాకి ఆనంద్ రావు, ముదుపు దామోదర్ రెడ్డి, కౌన్సిలర్ రషీద్ ఉల్ హాక్,ఉయిక ఇందిర,మునిగెల నర్సింగ్,నాగర్కర్ శంకర్,కొండూరి రవి,మానే శంకర్,రాజా లింగన్న,సురేష్, కాలనీ వాసులు నితిన్,వసీమ్,సలీం సోహెల్, అసిఫ్,ఫిరోజ్, షాహిద్ గజానంద్, శారద,సమీ ఉల్లా ఖాన్,రంగినేని కిషన్ రావు,ఎలాల్ సంజీవ్ రెడ్డి, రిమ్స్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సంకటహర చతుర్థి రోజు మాటేగాం గ్రామానికి ప్రత్యేకం



**భైంసా,డిసెంబర్10,సూర్య మేజర్ న్యూస్:**
నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని మాటేగాం గ్రామానికి ప్రతి నెల వచ్చే సంకటహర చతుర్థి ప్రత్యేకం.వివరాల్లోకి వెళితే మాటేగాం గ్రామంలో స్వయంభుగా చెట్టు కొరడికి వెలిసిన శ్రీ కొరడి గణనాథుడు కోరిన కోరికలను తీర్చే వరసిద్ధి వినాయకుడిగా ప్రసిద్ధి చెందాడు.ప్రతి ఏటా నవరాత్రి ఉత్సవాల్లో తెలంగాణ ప్రజలే కాకుండా మహారాష్ట్ర ప్రజలు సైతం వేలాది సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.స్వామివారు కొలువైన సంవత్సరం నుండి ప్రతినెల వచ్చే సంకష్టహర చతుర్థి రోజున దేవాదాయ కమిటీ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కొరడి గణపతి ఆలయంలోని వినాయకుని చిత్రపటానికి పూజలు నిర్వహించి అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుంది. అందుకే సంకట హర చతుర్థి ఆ గ్రామానికి ప్రత్యేకం.

# నిజాయితీ చాటిన డ్రైవర్ షాకీర్



**ఆదిలాబాద్ డిసెంబర్10,సూర్య మేజర్ న్యూస్:**
ఆదిలాబాద్ జిల్లా బోథ్ కు చెందిన సీనియర్ ఆర్టీసీ డ్రైవర్ షాకీర్ విధి నిర్వహణలో తన నిజాయితీ చాటుకున్నారు.. వివరాల్లోకి వెళితే డిసెంబర్ తొమ్మిదవ తేదీ అర్ధరాత్రి నిర్మల్ నుండి హైదరాబాద్ వెళ్లిన బస్సులో అభినవ్ రెడ్డి అనే ప్రయాణికుడు జెబీస్ లో దిగి తన బ్యాగును మర్చిపోయాడు. అందులో 50వేల రూపాయల నగదు ఐఫోన్ ఉంది. అది గమనించిన ఆ బస్సు డ్రైవర్ షాకీర్ సెల్ఫోన్ ఆధారంగా ఆ వ్యక్తికి సమాచారం అందించి హైదరాబాద్ బస్ స్టేషన్ మేనేజర్ సమక్షంలో ఆ ప్రయాణికుడికి తను మర్చిపోయిన బ్యాగును అందించారు.ఈ సందర్భంగా డ్రైవర్ శాకీర్ నిజాయితీకి మెచ్చి మేనేజర్ తోటి ఉద్యోగులు,యజమాని అభినందించారు.

# తెలంగాణ లా స్టూడెంట్స్ ఫోరం కన్వీనర్ గా భైంసా వాసి ఎన్నిక

**భైంసా,డిసెంబర్10,సూర్య మేజర్ న్యూస్:**



భైంసా పట్టణానికి చెందిన కొండ సాయి ప్రసాద్ గౌడ్, ఢిల్లీలో జరిగిన 69వ ఏబీవీపీ మహాసభలో తెలంగాణ రాష్ట్ర లా స్టూడెంట్స్ ఫోరం కన్వీనర్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లా స్టూడెంట్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా తనను లా స్టూడెంట్స్ కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు అఖిలభారత విద్యార్థి పరిషత్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా కొండ సాయిప్రసాద్ గౌడ్ ను భైంసా పట్టణంలోని ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# కెసిఆర్ కోలుకోవాలని ఆలయంలో ప్రత్యేక పూజలు

**కుబీర్,డిసెంబర్10,సూర్య మేజర్ న్యూస్:**
కుబీర్ మండలం పల్సి గ్రామంలోని కాశీవిశ్వనాథ్ ఆలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు త్వరగా కోలుకోవాలని పల్సి గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అశేష కృషి చేసిన కేసీఆర్ త్వరగా కోలుకొని ప్రజల ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉత్పత్తి మాసాల ప్రత్యేక ఇన్సెంటివ్, గరం కోట్లకు మంగళమేనా...?



**మందమర్రి టౌన్, డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో స్థానంలో ఎస్డీఎల్, కంటిన్యూవస్ మైనర్లను ప్రవేశపెట్టి యంత్రాలతో ఉత్పత్తి తీయడం మొదలుపెట్టడంతో ఉత్పత్తి ఘననీయంగా పెరుగుతూ వచ్చింది. అంతేకాకుండా నష్టాల్లో ఉన్న భూగర్భ గనులను మెల్లిమెల్లిగా మోసివేస్తూ వాటి స్థానంలో ఉపరితల గనులను తీసుకువచ్చి షావెల్స్ లాంటి పెద్ద యంత్రాల సహాయంతో, మరి కొన్నిచోట్ల తక్కువ మందం గల సీమ్ లలో ప్రైవేటు వారితో సైతం బొగ్గును తీస్తూ, శాంతికనీ భూగర్భంలోనూ ప్రైవేటు వారికి టెండర్లను ఇస్తూ ఉత్పత్తిని తీస్తూ లాభాల బాటలో పయనిస్తూ ముందుకు సాగుతుంది. నష్టాల్లో ఉన్న సింగరేణి కార్మిక సంఘాల సాయంతో లాభాల్లోకి తీసుకొని వచ్చిన లాభాల నుండి లాభాల వాటాల సైతం ఉత్పత్తిలో భాగస్వామ్యం అయినందుకు లాభాల వాటను సైతం పంచుతూ ఐకమత్యంతో సంస్థను కార్మికులు కాపాడుకుంటూ వస్తున్నారు.

## తగ్గుతున్న కార్మికులు పెరుగుతున్న ఉత్పత్తి

ప్రతి సంవత్సరం కార్మికుల సంఖ్య తగ్గుతూ ఉన్న ఉత్పత్తి మాత్రం ఘననీయంగా పెరుగుతూ వస్తుంది. ఒక స్థాయిలో లక్ష 60 వేల కార్మికులు ఉండగా నేడు 39వేల పై చిలుకు వరకు ఉన్నారు. 2014 నుండి చూసుకున్న 61 వేల పైచిలుకు కార్మికులు ఉండగా నేడు 39వేల తొమ్మిది వందలకు చేరారు. ఉత్పత్తి సైతం 52వేల మిలియన్ తన్నులకు పైగా బొగ్గు ఉత్పత్తి సాధించగా నేడు గత సంవత్సరం 67 మిలియన్ టన్నుల పైగా సాధించడం జరిగింది. కార్మికుల సంఖ్య తగ్గుతున్న అధికారులు సంఖ్య మాత్రం అంతే స్థాయిలో తగ్గడం లేదు.

## ఉత్పత్తి మాసాల ప్రోత్సాహక బహుమతి కరువేనా...

ప్రతి సంవత్సరం లాభాల్లోకి తీసుకొని రావాలని డిసెంబర్ మాసం నుండి యాజమాన్యం ఉత్పత్తి నెలలుగా పరిగణిస్తూ ముందుకు పోతుంటుంది. దానికి కార్మికులకు ప్రతి సంవత్సరం ప్రత్యేక ప్రోత్సాహక బహుమతి ఈ సంవత్సరం ఇంకా ప్రవేశం పెట్టకపోవడంతో కార్మికులు ఒకింత నిరాశకు గురవుతున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర సమయంలో కార్మికులు జాతరకు వెళ్ళటంతో ఉత్పత్తికి అంతరాయం ఏర్పడేది. కార్మికులు దూర ప్రాంతాలకు వెళ్ళొద్దని, పట్టణ సమీప ప్రాంతాల్లోనే ప్రత్యేక ఏర్పాట్లు చేసే యాజమాన్యం ఈ సంవత్సరం ఇన్సెంటివ్ ఎందుకు ప్రవేశ పెట్టడం లేదని పలువురు కార్మికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కార్మిక సంఘాలన్నీ ఎన్నికల బిజీలో పడిపోగా ఇలాంటి వాటిపై ఎవరు పట్టించుకోకుండా ఉంటారని పలువురు పెదవి విరుస్తున్నారు.

## ఖర్చుల తగ్గింపు కొరకేనా ప్రత్యేక బహుమతి ప్లేడేల తగ్గింపు ?

గతంలో ఉత్పత్తి మాసాలలో సైకిల్లు టిఫిన్లు ఇతర ప్రోత్సకాలను ప్రవేశ పెడుతూ ఉత్పత్తిని పెంచుకునే యాజమాన్యం కార్మికుల సంఖ్య తగ్గుతూ ఉండడంతో ప్రోత్సాకాలను సైతం తగ్గిస్తూ వస్తున్నది. టిబిజికెఎస్ సింగరేణిలో గెలిస్తే అందరికీ ఇన్సెంటివ్ ఔట్ పుట్ ఇప్పిస్తామని చెప్పడం జరిగింది, కానీ నేడు ప్రతినెల 20వ తారీఖున వచ్చే అవుట్ పుట్ సైతం ఉత్పత్తి పెరుగుతున్న విధంగా రావడంలేదని పలువురు కార్మికులు అంటున్నారు. మరోవైపు యాజమాన్యం కరోనాను అడ్డుపెట్టుకొని ఖర్చులు తగ్గింపులో భాగంగా ప్రస్తుతానికి ప్లేడేలు తగ్గిస్తున్నామని ఒక ప్లేడే, సగం పిహెచ్డీలు తగ్గింపు చేస్తూ ఎన్-1 సర్కులర్ను తీసుకుని రావడం జరిగింది. అది కరోనా సమయానికి మాత్రమే అనుకున్న కార్మిక సంఘాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేస్తుండటంతో ప్రతిపక్ష యూనియన్లు ఎంతలా ఆందోళన చేసినప్పటికి కూడా యాజమాన్యం ఆలపించకుండా అట్టి సర్కులర్ ను ఉపసంహరించు కోవడం లేదు. యంత్రాలు ఉండడంతో ఎలాగైనా ఉత్పత్తి వస్తుందనుకుంటున్నా యాజమాన్యం కార్మికులకు వచ్చే ఆర్థిక ప్రయోజనాలను తగ్గిస్తూ పోతున్నా, గెలిచామని చెప్పుకునే సంఘాలు వాటి వైపు దృష్టి పెట్టకుండా పైరవీలకు మాత్రమే పరిమితమయ్యారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ప్రతి సంవత్సరం మాదిరిగానే స్పెషల్ ఇన్సెంటివ్ స్కీం ప్రవేశపెట్టాలి

**-సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి అల్లి.రాజేందర్**



కార్మికులు ఎక్కువగా ఉన్నప్పుడే గతంలో సైకిళ్ళు, వాచీలు లాంటివి ఇచ్చే యాజమాన్యం రాను రాను ప్రోత్సాహకాలను తగ్గించడం సరికాదని, ప్రతి సంవత్సరం కార్మికులకు ప్రోత్సాహకరంగా ఉండే స్పెషల్ ఇన్సెంటివ్ ను ప్రవేశపెట్టినట్లే ఈ సంవత్సరం కూడా యాజమాన్యం వెంటనే ప్రకటించాలని, ఉత్పత్తికి దోహదం చేసే ఎన్-1 సర్కులర్ ను రద్దు చేయాలని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాము.

# ఉచిత ప్రయాణం సరే...బస్సులు ఏవి ?

## -అభివృద్ధికి నోచుకోని బస్టాండ్

**మందమర్రి టౌన్, డిసెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్.**

మండల కేంద్రంలో బస్సులు రాకుండా ఏళ్ల తరబడి నిరుపయోగంగా మారిన మందమర్రి బస్టాండ్. ఏజెన్సీ ప్రాంతమైన మందమర్రి మున్సిపాలిటీ బస్టాండ్ కు బస్సుల రాకపోకలు నిర్వహించాలని కోరుతూ ఆదివారం తెలంగాణ రావాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు గ్రేటర్ హైదరాబాద్ ఎన్ ఎస్ యు ఐ జనరల్ సెక్రెటరీ గంట రాకేష్ వినతి వినతి పత్రం అందజేశారు. 80వేల జనాభా కలిగిన మున్సిపాలిటీ, జిల్లా కేంద్రానికి 14కిలో మీటర్ల దూరంలో ఉండి, జాతీయ రహదారి ని ఆనుకుని, గత 20 సంవత్సరాలు గా వినతులు సమర్పించినప్పటికి పట్టించుకున్న నాథుడే లేడనీ రాకేష్ మంత్రితో వాపోయాడు. మందమర్రి మున్సిపాలిటీ మార్కెట్ ప్రాంతంలో 2ఎకరాల సువిశాలమైన స్థలంలో 4 ఫ్లాట్ ఫాంలతో నిర్మించి ఉన్న బస్టాండ్ కనీస సౌకర్యాలైన మరుగుదొడ్ల నిర్వహణ, బస్సుల రాక పోకలు లేక కనీసం లైటు వెలుగులు లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారి బూత్ బంగ్లా ని తలపిస్తుందనీ అన్నారు. మందమర్రి బస్టాండ్ కు వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సులను నడిపించి మండల ప్రాంత ప్రయాణికులకు న్యాయం చేయాలని కోరనని తెలిపారు. మందమర్రి బస్టాండ్ కు సంబంధించిన విషయాన్ని ఆర్టీసీ ఎండి సజ్జనార్ కు ట్విట్టర్ వేదికగా తెలిపడంతో అందుకు స్పందించిన ఆర్టీసీ ఎండి మంచిర్యాల్ డిపో మేనేజర్ ఏదుల మల్లేషయ్య కు ఆదేశాలు జారీ చేయడంతో, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత మందమర్రి బస్టాండ్ ప్రాంతంలో ప్రజలు, ప్రయాణికులతో నిర్వహించిన నాటి సదస్సులో మందమర్రి పట్టణ ప్రజలు డిపో మేనేజర్ కొన్ని సూచనలు చేశారనీ, బస్టాండ్ ప్రాంగణంలో షాపులు నిర్మించి అద్దెకు ఇస్తే ఆర్టీసీకి ఆదాయంతో పాటు బస్టాండ్ ప్రాంత అభివృద్ధి చెందుతుందని అన్నారని, అనంతరం తన పరిధిలో ఉన్న అన్ని విషయాలను త్వరగా పూర్తి చేస్తానని, రోజు వారి బస్సులు సంఖ్య పెంచి గోదావరిఖని నుండి బెల్లంపల్లి, ఆసిఫాబాద్ నుండి వచ్చే ప్రతి బస్సు వయా మందమర్రి నుండి వెళ్లే లాగా చర్యలు చేపడతామని చెప్పిన మంచిర్యాల డిపో మేనేజర్ 2 సంవత్సరాలు గడిచినప్పటికి మాటలు నీటి మూటలుగా మిగిలాయనీ అన్నారు. సింగరేణి ఎప్పుడైతే మార్కెట్ ప్రాంతాన్ని ప్రభుత్వానికి అప్పగించిన నాటినుండి కబ్జాలకు కొనసాగుతోందనీ, మందమర్రి బస్టాండ్ చుట్టూ దాదాపు 30 పీట్లతో రోడ్డు ఉండేది కానీ నేడు షాప్ ల పేరుతో బస్టాండ్ చుట్టుపక్కల ప్రాంతం అంతా కూడా కబ్జాకు గురి కావడంతో అట్టి దారిలో రెండు ఆటోలు ఒకేసారి వెళ్ళని పరిస్థితి నెలకొందని, మార్కెట్ కి వెళ్ళే మందమరి పట్టణవాసులకు ఇక్కట్లు తప్పడం లేదనీ వాపోయారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు, మంత్రి ఇట్టి విషయంలో చొరవ తీసుకొని మందమర్రి బస్టాండ్ కు అన్ని బస్సులు వచ్చేలా చర్యలు చేపట్టాలని గ్రేటర్ హైదరాబాద్ ఎన్ ఎస్ యు ఐ జనరల్ సెక్రెటరీ గంట రాకేష్ కోరారు.



